జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 5

డిసెంబర్ 2024



## ఘనంగా ఎమ్మెల్యే మట్టా పెళ్లిరోజు వేడుకలు



**సత్తుపల్లి జనవరి26 ప్రజా జ్యోతి.**

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,పెళ్లిరోజు వేడుకలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి పలువురు ప్రముఖులు ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ, మండల,ప్రముఖులు వచ్చి వారిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో చేసుకోవాలని పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మట్టా చెన్నా రావు, కమల్ పాషా,మానుకోట ప్రసాద్, దూదిపాళ్ల రాంబాబు, రఫీ, వంగరి రాకేష్, దొడ్డ శ్రీనివాసరావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**సత్తుపల్లి జనవరి26 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను,వ్యవసాయ శాఖ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ నాయకులకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు, భారత రాజ్యాంగం అమలుపై సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత సెప్టెంబర్ నెల మొదటి వారంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ వరదలు వచ్చాయని, ఆ క్లిష్టమైన పరిస్థితులలో వరద సహాయక చర్యలను సమర్ధవంతంగా, చిత్తశుద్దితో నిర్వహించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పున:రుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు, సహకరించిన జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా మున్నేరు నదికి ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలోమీటర్ల మేర - మిగతా3లో

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి**

- ప్రతి రోజూ సుమారు 69 వేల మహిళలకు అందుతున్న ఉచిత బస్సు ప్రయాణం
- 21 కోట్ల 31 లక్షల సబ్సిడితో 7 లక్షల 53 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా
- ప్రతి నెలా 10 కోట్ల ఖర్చుతో 2 లక్షల 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి చర్యలు
- 690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలు





-మొదటిపేజీ తరువాయి

రిటైనింగ్ వాల్ ను దాదాపు 690 కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరుగుతున్నదని, పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 31 వేల 723 మంది రైతులకు 908 కోట్ల 76 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసినట్లు, 42 వేల 461 మంది రైతుల నుంచి 24 లక్షల 41 వేల క్వింటాళ్లకు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 122 కోట్ల 5 లక్షల రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు.

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం క్రింద జిల్లాలో ప్రతి రోజు సుమారు 69 వేలకు పైగా మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 21 కోట్ల 31 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 7 లక్షల 53 వేల 723 సిలిండర్లను 500 రూపాయ లకే సరఫరా చేసినట్లు తెలిపారు. గృహా జ్యోతి పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ప్రతి నెలా దాదాపు 10 కోట్ల సబ్సిడినీ ప్రభుత్వం భరించి 2 లక్షల 57 వేల 995 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ క్రింద 22 వేల 856 మందికి 51 కోట్ల 25 లక్షల 24 వేల 645 రూపాయల మేరకు వైద్య సేవలు అందించామని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని , సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు ( ప్యాకేజీ 9 %ూ% 10) వేగంగా జరుగుతున్నా యని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్లతో చేపట్టిన మంచు కొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ఉగాది నాటికి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్ లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిర లో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 592 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేశామని, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించామని, జిల్లాలోని 34 పాఠశాలల్లో వుయి కెన్ లెర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందిస్తున్నామని, 51 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేసామని, మరో 50 పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, డీఎస్సీ విజయ వంతంగా నిర్వహించి జిల్లాలో 520 టీచర్లను నూతనంగా నియమించడం జరిగిందని, కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసుకున్నా మని, మధిర జూనియర్ కళాశాలలో 4 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సిరిపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో పాటు కామన్ డైట్ మెనూ ప్రారంభించామని అన్నారు.

ధరణి పోర్టల్ లో అన్ని మాడ్యుల్స్ లలో పెండింగ్ ఉన్న 70 వేల 60 దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. సహజ సిద్ద అందాలతో ఉన్న ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందితే టూరిస్టులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయనే లక్ష్యంతో ఖమ్మం ఖిల్లాకు 29 కోట్లతో రోప్ వే, 16 కోట్ల 75 లక్షలతో పాలేరు లేక్ పార్క్ వద్ద సుందరీకరణ, 2 స్పీడ్ బోటింగ్, ఎకో రీసార్ట్ కాటేజీలు, రెస్టారెంట్, తదితర అభివృద్ధి పనులను, 5 కోట్ల 82 లక్షలతో నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధి, 10 కోట్లతో మధిర పెద్ద చెరువు, 10 కోట్లతో జమలాపురం ట్యాంక్, 9 కోట్ల రూపాయలతో మామునూరు పేట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తూ లైటింగ్, బోటింగ్, పిల్లల ప్లే ఏరియా వంటి వసతులు కల్పిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. యువత పరిశ్రమలు పెట్టేందుకు అన్ని విధాల సహకరిస్తూ, అభివృద్ధికి తోడ్పాటు అందించి, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రుణాలు, వసతులు కల్పిస్తున్నామన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధికి నిర్మాణాత్మకమైన రీతిలో సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. రైతు, డాక్టర్, పోలీసు, సైనిక సేవలను చక్కగా ఆవిష్కరిస్తూ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ బాల, బాలికలు చేసిన సాంస్కృతిక ప్రదర్శన విశిష్టంగా ఆకట్టుకున్నది.

స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, ఫారెస్ట్ బీట్ అధికారులకు ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులను అందజేశారు.

అనంతరం జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోజనుల సంక్షేమం, విద్య, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్., అటవీ శాఖ, నగరపాలక సంస్థ- మెప్మా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల స్టాల్ లను సందర్శించి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్య్రం కోసం బీజేపీ చేసిందేమీ లేదు

**బీజేపీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కింది**

**ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చిందీ, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించిందీ కాంగ్రెస్ పార్టీయే**

**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే**

**బెంగళూరు:** దేశ స్వాతంత్ర్యం కోసం కానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం కానీ బీజేపీ చేసిందేమీ లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. రిపబ్లిక్ డే సందర్భంగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకావిష్కరణ అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చిందీ, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించిందీ కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. "ఇటీవల పలువురు నేతలు ముఖ్యంగా కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాజ్యాంగాన్ని అవమానించిన తీరు బాధాకరం. భారత రాజ్యాంగ నిర్మాతపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. అప్పుడు నేను పార్లమెంటులోనే ఉన్నాను. మీరు అంబేద్కర్ నామజపం చేస్తున్నారు..భగవంతుడి జపం చేస్తే స్వర్గంలో చోటైనా దక్కుతుందని అమిత్‌షా మాట్లాడారు. వీళ్లు దేశ స్వాంతత్రానికి గానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం చేసిందేమీ లేదు" అని ఖర్గే అన్నారు. రిపబ్లిక్ డే ప్రాధాన్యతను ఖర్గే వివరిస్తూ, రాజ్యంగానికి దేశప్రజలంతా కట్టుబడి ఉంటాలని, కానీ కొన్ని కారణాల వల్ల రాజ్యాంగ విలువలన్నింటీనీ బీజేపీ సారథ్యంలోని కేంద్రం తుంగలోకి తొక్కిందని అన్నారు. పౌరుల హక్కులు, ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగ ప్రసాదించిన స్వేచ్ఛను దిగజార్చారని విమర్శించారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను మారుస్తామని ప్రధాని మోదీ చెబుతున్నప్పటికీ 5వ స్థానం నుంచి కదలడం లేదని అన్నారు. యూపీఏ హయాంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని ఐదో స్థానానికి నెట్టేశారని విమర్శించారు. బడా వ్యాపారులు, శక్తివంతులకు గరిష్ట ప్రయోజనాలు చేకూరుస్తూ పేదలను పట్టించుకోవడం లేదని అన్నారు. "జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్" నినాదాన్ని కార్యకర్తలందరూ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు

# గేట్ కారేపల్లి గ్రామపంచాయతీకి బీరువా, కుర్చీల వితరణ



**కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి అదే గ్రామానికి చెందిన తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూర పిచ్చయ్య కుమారుడు క్రీస్తు శేషులు తోటకూరి సురేష్ జ్ఞాపకార్థం ఏడు వేల రూపాయల విలువగల ఇనుప బీరువాను, అదే గ్రామానికి చెందిన క్రీస్తు శేణులు కుసుమ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కుసుమ నాగరాజు పది కుర్చీలను గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష కు పంచాయతీ కార్యాలయాలకు వితరణగా అందజేశారు. బీరువా కుర్చీలు గ్రామపంచాయతీ కార్యాలయానికి వితరణగా ఇచ్చినందుకు వారికి పంచాయతీ కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య కల్పన, గుడిపూడి రామారావు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు నూకల నాగేశ్వరరావు, ఎస్.కె పాషా, భూక్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీసు కమిషనర్



**జనవరి 26, ప్రజా జ్యోతి:**

76వ. భారత గణతంత్ర దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హెూంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ..మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ....మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచిస్తూ..ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో**



శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ (పోలీస్ కమిషనర్ సతీమణి) నిష్మాశర్మ జెండా ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు.

**సిఏఆర్ హెడ్ క్వార్టర్స్, సిటిసీ**

(CTC)పోలీస్ శిక్షణ కేంద్రంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ , సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,ఆడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, AR ఆడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు,ట్రైనీ ఐపిఎస్ రుత్వక్ సాయి ఏసీపీ లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్ అందజేత



**కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1992 -93 బ్యాచ్ విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత ఇటీవల కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ చదువుకున్న పాఠశాలకు ఎదో ఒక రకంగా ఉపయోగపడాలనీ ఆ పాఠశాల కు కంప్యూటర్ అత్యవసరం ఉందని ప్రధానోపాధ్యాయులు తెలపడంతో 37 వేల రూపాయల విలువ గల కంప్యూటర్,మోనిటర్,ప్రింటర్,సీపీ యు లు కొనుగోలు చేసి ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్.ఎం మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటలైజేషన్ యుగం అయినందున ఈ కంప్యూటర్,ప్రింటర్ పాఠశాలకు ఎంతో ప్రయోజనం కరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల ప్రసాద్,బాణోత్ లక్ష్మణ్, నక్క వినయ్ సాగర్, సామినేని రవి,పిచ్చయ్య,ఎస్ కె సొందు,బాబులాల్, వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సహకర సంఘాల పునర్విభజన తో సేవల విస్తరణ

**-రైతులు తమ రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి.**
**- సొసైటీ చైర్మన్ దుగ్గినేని.**



**కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి :**

సహకార సంఘాల పునర్విభజన తో రైతులకు అనేక సేవలు అందుబాటులోకి రానున్నాయని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ సేవల విస్తరణ కోసం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనలతో కారేపల్లి సహకార సంఘాన్ని నాల్గు సంఘాలుగా పునర్విభజన కానుందన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. కారేపల్లి మండలంలో కారేపల్లి తో పాటు అదనంగా సీతారాంపురం, మాణిక్యారం, గేటుకారేపల్లి సొసైటీలు ఏర్పడనున్నాయని తెలిపారు. సంఘాల విస్తరణ తో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో కి వస్తాయని, రుణ పరపతి పెరుగుతుందన్నారు. కారేపల్లి సంఘం ద్వారా రైతులకు నిత్యం ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. గతేడాది సంఘం పరపతి పరపతేతర వ్యాపారం రూ. 20 కోట్లు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 4వ విడుత రుణమాఫీ లో సంఘంలోని 149 రైతులకు రూ. 67 లక్షలుమాఫీ వచ్చిందని ఆ పైకాన్ని రైతుల రుణ ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. మాఫీ పొంది తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు తిరిగి రుణాలు ఇవ్వడం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తో కారేపల్లి సొసైటీ ఎఫ్.పీ.వో సేవలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని ద్వారా రైతుల భాగస్వామ్యం తో రైతు ఉత్పత్తులు కొనుగోలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసుకోవడం ద్వారా వడ్డీ రాయితీ తో పాటు మరింత రుణ పరపతి పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రామ్మూర్తి, పెద్దబోయిన ఉమాశంకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాసరావు, ఇల్లంగి పాపమ్మ, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, రైతులు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



-ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేస్తాం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

-21 వేల కోట్లతో 25 లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి

ఖమ్మం ప్రజలది ప్రజా జ్యోతి

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ పథకాల లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ వారికి వచ్చే లబ్ధి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,లి ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 నెలల నుంచి మాత్రమే ప్రజలు కొంతమేర సంతోషంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం రాగానే 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, యువత కోసం ప్రభుత్వం ఖాళీల భర్తీ, నైపుణ్యత అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. ఖానాపూర్ వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రతి



మనిషికి 6 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు. కిరాయి ఇండ్లలో ఉంటున్న పేదల ఇబ్బందులను తొలగించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉపయోగపడుతుందని, 4 దశలలో 5 లక్షల సహాయం వస్తుందని, ఈ డబ్బును సరిగ్గా వినియోగిస్తూ మంచి ఇండ్లు కట్టుకోవాలని, ఇంటి నిర్మాణంలో అవసరమైన సలహాలు, సూచనలు ప్రభుత్వ అధికారులు, ఇంజనీర్లు అందిస్తారని మంత్రి తెలిపారు. గతంలో వైయస్సార్ హాయంలో పూర్తి స్థాయిలో పేదలకు ఇల్లు నిర్మించామని, నేడు అదే తీరులో గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. రైతు భరోసా నిధులు అందిస్తున్నామని, రేపటి నుంచి నిధులు బ్యాంకులు పడ్తాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 15000 పెట్టుబడి సహాయం అందిస్తామని అన్నారు. పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. పేదలు ఆకలితో ఉండవద్దని చెప్పి సోనియాగాంధీ మార్గదర్శకత్వంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ పార్లమెంట్లో చట్టం పాస్ చేసి ఉపాధి హామీ కూలి పథకాన్ని ప్రవేశపెట్టారని, నేడు మన ప్రజా ప్రభుత్వం కూలీలకు సంవత్సరానికి 12 వేలు చొప్పున నేడు మొదటి విడత 6 వేలు పంపిణీ చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ప్రజలకు ఆసరాగా ఉండేందుకు నేడు నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామని భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామ సభ ద్వారా ఆమోదించుకొని 144 మంది రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 35 మంది, 32 నూతన రేషన్ కార్డుల, 107 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంతరాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు-ఎన్నికల హామీలు అమలు

-చైర్మన్ లు బి. రాంబాబు, దుగ్గినేని శ్రీనివాసరావు.

కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి:



సింగరేణి మండల పరిధిలోని కొత్త తండా గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అధికారుల సమక్షంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో జారీ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. అదేవిధంగా రైతుల ప్రయోజనాన్ని ఆశించి సన్న రకం వడ్లు పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకి సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా గ్రామాల్లో చూడాలని కోరారు. గత ప్రభుత్వం పథకాలకు నేడు అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఎంతో తేడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త తండా గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆయా పథకాలు పొందిన పత్రాలను అందజేశారు. పంచాయతీలో 91 మందికి రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30, రేషన్ కార్డులు 47 , ఇందిరమ్మ ఇల్లు 39 మంది అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి. గంగాధర్, ఎంపీడీవో జి.సురేందర్, ఎమ్మార్వో ఎస్.సంపత్ కుమార్, ఎం పి ఓ ఏం. రవీంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్, ఏపీఓ సుధీర్, కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం, పంచాయతీ కార్యదర్శి హరి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ ధారావత్ మంగీలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధారావత్ వినోద్, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

76వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న

**- కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగర 42వా డివిజన్ స్థానిక ప్రభుత్వ పాఠశాల (బలరాం స్కూల్) నందు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జండాను స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల క్రీడలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేటర్ బహుమతులు అందజేశారు.

# దళితవాడలో రాజ్యాంగం పట్ల భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్నటువంటి నిబద్ధతను గౌర వాన్ని అందరికీ తెలియజేస్తూన్న

**-జిల్లా ప్రధాన కార్యదర్శ నున్నా రవికుమార్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గత కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని తూట్లు పొడిసినటువంటి విధానాన్ని వివరిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల భారతీయ జనతా పార్టీకి ఉన్న నిబద్ధతను వారి వారిపట్ల భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చూపినటువంటి గౌరవాన్ని దళిత సమాజానికి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానపరిచిన విధానాన్ని వివరించటం జరిగింది అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఈరోజు సమాజ సేవకులు సమాజంలో అట్టడుగు అణగారిన వర్గాల కోసం పోరాటం చేసినటువంటి మాన్యశ్రీ మందకృష్ణ గారికి పద్మశ్రీ అవార్డు ఇవ్వటాన్ని అందరు కూడా సంతోషాన్ని చేయటం ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది పట్ల భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్నటువంటి నిబద్ధతను గౌర వాన్ని అందరికీ తెలియజేస్తూన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ గత కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని తూట్లు పొడిసినటువంటి విధానాన్ని వివరిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల భారతీయ జనతా పార్టీకి ఉన్న నిబద్ధతను వారిపట్ల భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చూపినటువంటి గౌరవాన్ని దళిత సమాజానికి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానపరిచిన విధానాన్ని వివరించటం జరిగింది అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఈరోజు సమాజ సేవకులు సమాజంలో అట్టడుగు అణగారిన వర్గాల కోసం పోరాటం చేసినటువంటి మాన్యశ్రీ మందకృష్ణ కి పద్మశ్రీ అవార్డు ఇవ్వటాన్ని అందరు కూడా సంతోషాన్ని చేయటం ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# ప్రతి నిరుపేద సంతోషమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎంఎల్ఏ మట్టా

**-నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**





సత్తుపల్లి జనవరి26 ప్రజా జ్యోతి.

ప్రతి నిరుపేద సంతోషంగా ఉండటమే,కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామసభలు ఏర్పాటుచేసి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను గ్రామసభలు అయిపోయిన వెంటనే రేషన్ కార్డులు, నూతన ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఎమ్మెల్యే అర్హులకు రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు అయినప్పటికీ గత ప్రభుత్వ కాలాల్లో ఎవరూ చేయని విధంగా,కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిందని అన్నారు. రైతులకు 22 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ, మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్,రైతు భరోసా కింద ఎకరానికి 10 నుంచి 15 వేల వరకు అందిస్తుందని, వరదలు నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించిందని, నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చిందని,ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి మొదటి తారీకునే జీతాలు పడుతున్నాయని, మహిళలకు 500 కే గ్యాస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,గృహలక్ష్మి, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గం లో విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ మంజూరు, వంటి బృహత్తరమైన సంక్షేమ పథకాలతో రేవంత్ రెడ్డి ముందుకి వెళుతున్నారని అన్నారు. నిరుపేదలకు అర్హులైన వారికి ఇప్పుడు రేషన్ కార్డ్ రాలేదని,ఇందిర ఇండ్లు రాలేదని నిరుత్సాహం చెందవద్దని, ఇది నిరంతర ప్రక్రియని, సంక్షేమ పథకాలు ప్రతిసారి ఉంటాయని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రస్తుతం స్థలం ఉండి,ఒంటరి మహిళల, రెంటుకు ఉండేవాళ్ళకు పూర్తి నిరుపేదలకు అవకాశం ఇస్తామని,తర్వాత విడతలో స్థలంతో పాటు ఇల్లు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మీకు ఏమి లబ్ధి చేసింది అని విమర్శించే వాళ్ళ నోళ్లు మూపించాలని అన్నారు. సీఎం దావోస్ వెళ్లి తెలంగాణలో పెట్టుబడుల కోసం పోరాటం చేస్తూ ఎన్నో పెట్టుబడులు తెస్తుంటే, అభివృద్ధిని చూసి వారవలేక విమర్శిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భారతదేశంలో తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకం అని అన్నారు. ముందు ముందు మరెన్నో సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ నిరుపేదలను సంతోష పెట్టెందుకు, అభివృద్ధి తో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్, తాసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఏవో శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహ రావు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, మేక సతీష్ రెడ్డి, కమల్ పాషా, గంద్ర విజయసారధి రెడ్డి, వంగరి రాకేష్,రఫీ,యునిస్, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు

-రాజ్యాంగ పరిరక్షణ మనందరి భాధ్యత - గుండాల కృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించినప్పటికీ మనకంటూ ఒక రాజ్యాంగాన్ని నిర్మించుకొని అమలు పరుచుకోవడానికి కొంత సమయాన్ని తీసుకొని ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించగలిగామని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు భాధ్యతలను గుర్తుచేస్తుందని తదనుగుణంగా ప్రతి పౌరుడు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ తన భాధ్యతను గుర్తెరగాలని వారు సూచించారు. ఆదివారం స్థానిక కళాశాల ఆవరణలో 76వ గణతంత్ర వేడుకలను విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రజలు పోరాటంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగానే ఏర్పడిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. సాధించిన రాజ్యాంగాన్ని అమలు పరచడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. భవిష్యత్తు తరాలు చదువులతో పాటు రాజ్యాంగం పై అవగాహన కలిగిఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్నప్పటికి భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి రాజ్యాంగమే కీలకమని. ప్రతి పథకం గ్రామ స్థాయి వరకు అమలు పరచటానికి నిర్దిష్ట వ్యవస్తను రాజ్యాంగం కల్పించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్దే ప్రధాన ధ్యేయం ఎంఎల్ఏ మట్టా

-35 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన.

-అంగన్వాడీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

సత్తుపల్లి జనవరి26 ప్రజా జ్యోతి.







అభివృద్దే ప్రధాన ధ్యేయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పదవ వార్డు జలగం నగర్ లో రూ.. 35 లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 4.25 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతానని, మట్టి రోడ్లను సైతం బీటీ,సీసీలుగా మార్చడమే తమ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా ఉంటుందని అన్నారు. అదే వార్డులో అంగన్వాడి చిన్నారులు ఇబ్బంది పడుతుంటే,నూతన భవనాన్ని ఏర్పాటు చేసి చిన్నారుల కోసం ప్రారంభించామని అన్నారు. అదేవిధంగా రెవిన్యూ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతుండగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, నిరుపేదల సైతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు బట్టి విక్రమార్కులు మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ శరవేగంగా జరుగుతుందన్న ముందు ముందు కూడా నిరుపేదలంతా అభివృద్ధిలో నిలిచేలా సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్, తాసిల్దార్ యోగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు శివవేణు, గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ,వంగరి రాకేష్, రఫీ, కొప్పుల నరేందర్ రెడ్డి, వినుకొండ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మహిళాయూత్,యన్ ఎస్ యు ఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

# కపిల్ చిట్స్ లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఆదివారం ఖమ్మం బైపాస్ రోడ్డు లోని సొంత భవనంలో ఖమ్మం కపిల్ చిట్ ఫండ్స్ %వీణ%. జె రాజ్ కుమార్ జెండాను ఎగరవేశారు. అనంతరం అధినేత మాట్లాడుతూ కపిల్ చిట్స్ స్థాపించి 45 సంవత్సరాలు ఈ చిట్స్ లో ఇప్పటివరకు మా కస్టమర్లకు వివిధ అవసరాల కొరకు లక్ష నుండి కోటి రూపాయల చిట్స్ వరకు అందిస్తున్నాం ఈ 45 సంవత్సరముల మా సంస్థ సొంత బిల్డింగులో ఛానల్ పార్ట్నర్లు మరియు మేనేజర్లు స్టాపు సిబ్బందుల సమక్షంలో 76వ గణతంత్రం జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఈ కార్యక్రమంలో కపిల్ చిట్స్ ఎండి రాజ్ కుమార్, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ వి మధుకర్, రూటర్ నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎం .సమ్మయ్య, గాంధీ చౌక్ మేనేజర్ సిహెచ్ తిరుపతిరావు, జడ్పీ బ్రాంచ్ మేనేజర్ జి రాజు, స్తంభాద్రి బ్రాంచ్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఛానల్ పార్ట్నర్స్ పిట్టల నాగేశ్వరరావు, సోమయ్య, రంగయ్య, హనుమంతరావు, సుబ్బారావు, ఎన్ జనార్దన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 8వ డివిజన్, వై యస్ ఆర్ నగర్ లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వైయస్సార్ నగర్ 8 వ డివిజన్ లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు ముఖ్యఅతిథిగా ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ లకావత సైదులు జండాను ఎగరవేశారు. డివిజన్ మహిళా నాయకురాలు కొత్తపల్లి పుష్ప కొబ్బరికాయని కొట్టారు. తదనంతరం .అందరూ కలిసి జాతీయగీతం ఆలాపన చేశారు. డివిజన్లోని పిల్లలకు పెద్దలకు అక్కడ వచ్చిన అందరకి బిస్కెట్లు, చాక్లెట్లు, స్వీట్లు పంచిపెట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో 76.వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు కొండబాల కర్ణాకర్ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ...భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జనవరి 26ను జరుపుకుంటారు. మొదట భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందని గుర్తు చేశారు. తదనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్ , మంద వెంకట నారాయణ, చావా రామారావు, మందపల్లి రజిని, కామా అనిత , చంద్ర రవికుమార్, పాలడుగు కృష్ణ ప్రసాద్, మీగడ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్ , కందిబండ నరసింహారావు, కన్నేటి పృధ్వీ, అశ్విని కుమార్, నల్లమోతు సత్యనారాయణ, చావారామారావు , దొడ్డా క్రిష్ణారావు, ఉయ్యూరు లక్ష్మయ్య, బోడేపూడి రవి, మల్లెంపాటి లాహరిన్, అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## తండ్రి జ్ఞాపకార్దం కుమారులు బహుమతులు ప్రధానం





**కల్లూరు జనవరి 26(ప్రజా జ్యోతి):**

యుపిఎస్ రఘునాధ బంజర నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జాతి పిత మహాత్మా గాంధీకి చిత్రపటాలకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగ ప్రధానోపాధ్యాయులు సురేష్ 76 గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని జండా ఆవిష్కరణ చేశారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని, గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులను స్థానిక గ్రామస్తులు మరీదు పెద్ద సైదులు,చిన్న సైదులు,లాలు కలసి తమ తండ్రి మరీదు నరసింహం జ్ఞాపకార్థం ఐదు వేల రూపాయల విలువ గల బహుమతులను విద్యార్థులకు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రామాలయం నందు పదివేల రూపాయలతో గుడికి అలారం అందించడం జరిగింది.ఈ సందర్భంగా మరీదు లాలూ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు,గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయల నాగేశ్వరరావు,ఎం. వెంకటేశ్వర్లు,రాంబాబు,భూలక్ష్మి గ్రామ పెద్దలు కుక్కా అంజయ్య, రాణా,సాంబయ్య ,పడిగల రమేష్,చల్లగుండ్ల వెంకటేశ్వరరావు,కర్నాటి రామకృష్ణారెడ్డి,పాశం నాగేశ్వరరావు,రావుల నరసింహ రావు,జానపాటి వెంకటేశ్వర్లు, రావుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన అడపా అనిల్ చౌదరి



**తల్లాడ, జనవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని నూతనకల్లు మాజీ సర్పంచ్ విలాసాగరపు రాములు మనవరాలు అన్నప్రాసన వేడుక ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై ఆ చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు వరికొల్లి రమేష్ , ముదిరాజు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ సుమంత్ దోగిపర్తి, ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ స్తంభద్రి హాస్పిటల్స్, పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి విశిష్ట అతిధుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ముఖ్య అతిథి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మరియు గణతంత్ర దినోత్సవ వేడుకల వేదిక మీదుగా విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి ఇతర పౌరులుగా ఎదిగి దేశ రక్షణలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థలు విద్యార్థుల దేశభక్తి గీతా ఎదుగుదలకు ఎల్లప్పుడూ కంకణ ధారణ చేసి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాయని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 76 సంవత్సరాల గణతంత్ర భారతదేశం ఎన్నో మైలురాళ్లను చేరుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అలాగే భారతదేశం ప్రపంచంలోనే అగరగామి ఆర్థిక సామాజిక రక్షణ వ్యవస్థలుగా రూపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులు గానం చేసిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఎన్సిసి విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ షో విద్యార్థుల టీం వర్క్ క్రమశిక్షణ లను ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ఈ






కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి జనవరి26 ప్రజా జ్యోతి.**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణ మండలం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జాతీయ నాయకులకు పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించి, వేడుకలను ప్రారంభించారు. అదేవిధంగా కోర్ట్ ప్రాంగణంలో జడ్జ్ ఎసిపి కార్యాలయంలో అని శెట్టి రఘు పోలీస్ స్టేషన్లో సిఐ కిరణ్, అటవిశాఖ కార్యాలయంలో ఎఫ్ డి ఓ మంజుల, ఎం వి ఐ కార్యాలయంలో జొన్నలగడ్డ శ్రీనివాసరావు, తాసిల్దార్ కార్యాలయంలో యోగేశ్వరరావు, ఇరిగేషన్ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ కార్యాలయంలో డీఈ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో చిన్న నాగేశ్వరరావు, 15 బెటాలియన్ లో కమాండెంట్ చటర్జీ, సింగరేణి లో పీవోలు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరెంట్ వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో అలంకరించుకున్నారు. జాతీయ జెండా లతో పట్టణంలోని వేడుకలను ర్యాలీగా నిర్వహించినారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మాట్లాడుతూ 1950 జనవరి 26వ తారీఖున జాతీయ జెండాను ఎగరవేసి సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారని, దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనలో 1947 ఆగస్టు 15 భారతదేశానికి స్వతంత్రం లభించింది అని అన్నారు. ఎందరి త్యాగాలతో పోరాటం చేసి స్వరాజ్యం సంపాదించుకున్నామని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో దేశాలు తిరిగి రాజ్యాంగాన్ని రచించి 1950 జనవరి 26న మన రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఈ రాజ్యాంగం వలన భారత ప్రభుత్వం నిర్మాణం ఎలా ఉండాలో, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను పొందుపరిచినారు అని తెలిసిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహ రావు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, మేక సతీష్ రెడ్డి,







కమల్ పాషా, గండ్ర విజయసారధి రెడ్డి, వంగరి రాకేష్,రఫీ,యునిస్, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపదను సృష్టించి ప్రతి పైసా పేదలకు పంచుతాం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు







**-4 పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు**

**-ఇండ్ల లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుంది**

**-కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని నేడు అమలు చేసుకున్న పవిత్రమైన రోజు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మన రాజ్యాంగం బలమైన పునాదులు వేసిందని అన్నారు. మన విధులు, జీవన విధానం, మనకు ఉన్న హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ బావ స్వేచ్ఛకు సంపూర్ణ హక్కు కలిగిస్తూ భారత రాజ్యాంగం అమలు చేసుకున్నా మని, ఇది మన జీవన విధానమని అన్నారు. పరమ పవిత్రమైన ఈ రోజు 4 నూతన పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల క్రింద సంవత్సరానికి ప్రజలకు 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో పాలకులు రైతు కూలీలు, పేదలకు ఇండ్ల గురించి ఆలోచన చేయలేదని అన్నారు. నేడు భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ఇండ్లు లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం క్రింద సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యమని అన్నారు. నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల వివరాలు తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా ప్రజల మధ్యలో లబ్ధిదారులను ఎంపిక చేసామని అన్నారు. గ్రామసభలలో ప్రాథమిక జాబితాలో పేర్లు రాని వారి దగ్గర దరఖాస్తులు తీసుకుని, వాటిని కూడా విచారించి అర్హత ఉంటే పథకాలు అమలు చేస్తామని అన్నారు. పథకాల అమలు పట్ల కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని, చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరతాయని అన్నారు. జనవరి 26న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సాచురేషన్ పద్దతిలో పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నేడు మంజూరు పత్రం ఇచ్చిన ప్రతి రైతుకు, రైతు కూలీ బ్యాంకు ఖాతాలో సోమవారం నిధులు జమ అవుతాయని అన్నారు. గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, తమ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేసి చూపించామని, సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసామని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రణాళికలు తయారు చేశామని, ప్రభుత్వంలో అవకాశమున్న ప్రతిచోట మహిళలకు ఆదాయం లభించేలా చర్యలు చేపట్టామని అన్నారు.త్వరలోనే రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. గతంలో ఉన్న రైతుబంధు బకాయిలు కూడా ప్రజా ప్రభుత్వమే చెల్లించిందని, రైతులకు ఉచిత విద్యుత్ క్రింద విద్యుత్ సంస్థలకు 12 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రజా సంపదకు కస్టోడియన్ గా ఉంటూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే దానినీ వినియోగిస్తామని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరిందని, 586 కోట్లతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, 138 కోట్ల రూపాయలు రైతులకు బోనస్ చెల్లించామని అన్నారు. భూసార పరీక్షల దగ్గర నుంచి ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ రైతు ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని, కూర గాయల, ఆయిల్ పామ్ సాగు పెంపుకు కృషి చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించా మని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం మన జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని అన్నారు. ప్రజలలో ఉన్న డిమాండ్ మేరకు నూతనంగా నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకం చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామసభలలో చర్చించి పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ,లి గత ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకుతులం చేసినప్పటికీ ఆర్థిక పరిస్థితులను బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు పథకాలు రాని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హత ఉంటే తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకొని రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంత రాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 అడుగుల ఏసుక్రీస్తు స్వరూపం ఏర్పాటుకు శంకుస్థాపన



కల్లూరు జనవరి 26(ప్రజా జ్యోతి):

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ చర్చి ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలోఆదివారం 50 అడుగుల ఎత్తు దివ్య కారుణ్య ఏసుక్రీస్తు ని ముఖద్వారంపై ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని లిటిల్ ఫ్లవర్ చర్చ్ ఫాదర్ సురేష్ జోష్,ఫాదర్ విజయ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనేక రూపాలలో మానవాళికి దర్శనమిచ్చారని అందులో భాగంగా దివ్యకారుణ్యమూర్తి దర్శనం ఏసుక్రీస్తుని సిలువపై వేలాడ తీసినప్పుడు ఏసుక్రీస్తు ప్రాణాలు వదిలేడా లేడా అని చూసేందుకు ఒక సైనికుడు తన వద్ద ఉన్న బల్లెము తో యేసుక్రీస్తు డొక్కలో పొడవుగా చింది పడిన రక్తం కారణంగా ఒక కంటి చూపుతో జీవిస్తున్న ఆ సైనికుడికి రెండొవ కనుచూపు రావడంతో అతను ఆ దివ్యకారంగా మూర్తి ముందు మోకరించి ప్రార్థించాడని దానికి గుర్తు,దివ్య కారుణ్య మూర్తి హృదయము నుండి రెండు కిరణాలు ఒకటి నీరు,మరొకటి రక్తంతో వెలువడుతున్న కిరణాలు గుర్తులని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,భాగం ప్రభాకర్ చౌదరి,లక్కినేని రమేష్ పద్మశ్రీ, పాల్గొన్నారు.

# కపిల్ చిట్స్ 2025 నూతన డైరీ ప్రెస్ క్లబ్ లో పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కపిల్ చిట్స్ స్తంభాద్రి బ్రాంచ్ మేనేజర్ శీలం వెంకటేశ్వర్ రెడ్డి,,వాయిస్ ఆఫ్ వర్డ్స్ బ్యూరో అర్వపల్లి నగేష్, ప్రజా జ్యోతి బ్యూరో అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2025 కపిల్ చిట్స్ డైరీ ని ప్రెస్ క్లబ్ లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, స్కై లైన్ బ్యూరో సంతోష్, మెట్రో వార్త బ్యూరో పానకల రావు, ప్రైమ్ నైన్ బ్యూరో రజినీకాంత్, ఫస్ట్ న్యూస్ బ్యూరో జి.నాగేశ్వరరావు, తెలంగాణ న్యూస్ బ్యూరో యాదగిరి , స్కై లైన్ స్టాపర్ కృష్ణారావు, టీజీ 24 స్టాపర్ శ్రీధర్, ఉదయభారతం బ్యూరో మూల జీవన్ రెడ్డి ఎస్డి న్యూస్ యాదగిరి, కెమెరామెన్ ఉపేందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోక ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడుతూ .... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నేడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యత బద్దంగా అమలు జరుగుతుందని, అటువంటి మహనీయులు మరెందరు వారు చేసిన త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛ జీవులుగా ఉన్నామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సుందరంగా రూపుదిద్దుకోవడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తన సొంత ఖర్చులతో రంగులు వేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నరేంద్ర, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, సంతోష్, హుస్సేన్, పులి శ్రీను, పానకాలరావు, వినోద్, ఈశ్వరి,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, మందుల వెంకటేశ్వర్లు, రోజా, మోదుగు శ్రీధర్, తిరుపతిరావు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్ లో గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో అంబరానంటిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

44 డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన గల వీధి వ్యాపారుల ప్రాంగణం సభ్యుల ఆధ్వర్యంలో 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీ గుడిపూడి జగదీష్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండా వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ రాయల నాగేశ్వరరావు గాడ్డంగుల శాఖ చైర్మన్. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు

సిటీ ప్రెసిడెంట్ జావిద్ భాయ్ దోబలా సౌజన్య ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మరియు ఖమ్మం జిల్లా నాయకులు పూవ్వాల దుర్గా ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గుడిపూడి జగదీష్ ముఖ్యనాయకులందరికీ శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. వీధి వ్యాపారుల సభ్యులందరు జగదీష్ గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో బస్ డిపో పాత గేట్ ఎదురుగా కొత్తగా నిర్మించిన జాతీయ జెండాను యంగ్ డైనమిక్ లీడర్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ జాతీయ జెండాను ఆవిష్కరించి 44వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రాత్రికి రాత్రి నూతనంగా జాతీయ జెండాను నిర్మించిన నాయకులకు గుడిపూడి జగదీష్ శాలవాలతో సన్మానం చేసి అభినందించారు. రెండుచోట్ల జండా వందన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా గుడిపూడి జగదీష్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర మున్సిపాలిటీ ప్రజలకు మినరల్ వాటర్ ను అందించేందుకు స్థానిక సమీకృత మార్కెట్ ప్రక్కన నిర్మించిన నూతన వాటర్ ప్లాంటును మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితో కలతా జయకర్ ఆదివారం ప్రారంభించారు. గత కొంత కాలం క్రితం మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ ను అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తొలగించడం జరిగింది. మరల మధిర మున్సిపాలిటీ ప్రజలకు తిరిగి మంచి నీటిని అందించాలని భావించిన చైర్ పర్సన్ లతా జయకర్ సమీకృత మార్కెట్ పక్కన నూతన మినరల్ వాటర్ ప్లాంట్కు నిర్మాణం చేపట్టి నిర్మాణ అని పూర్తిచేసుకుని ఈరోజు నుండి 20 లీటర్ల వాటర్ క్యాన్ 5 రూపాయలకేలి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని చైర్పర్సన్ మొండితోక లతా జయకర్ తెలియజేశారు. పదవికి చివరి రోజు అవడంతో ఇలా మధిర మున్సిపాలిటీ ప్రజలకు మంచినీటిని అందించడం చాలా సంతోషకరమైన విషయని తెలియజేశారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

-పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ

-మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు జనవరి26 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ , తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని , ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయపాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలను గణతంత్ర దినోత్సవంసందర్భంగాప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు





అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం



**కల్లూరు జనవరి 26(ప్రజా జ్యోతి):**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రకటించిన ఉత్తమ సేవా పురస్కారాల్లో కల్లూరు మండల ఆర్డీవో రాజేంద్ర గౌడ్,డిటి బి.వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం సూపర్నెంట్ వివిఎస్ఎన్ శర్మ ఉత్తమ సేవా పురస్కారం లభించింది.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లాలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికీ ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంశా పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉత్తమ సేవా పురస్కారంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు.దీంతో మండల ప్రజలు,సిబ్బంది వారిని అభినందించారు.

# చిలుకూరు గ్రామంలో 4 ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం

-మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీకృష్ణ ఆధ్వర్యంలో




**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఈరోజు అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్, రైతు భరోసా ,ఇందరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను “మధిర చిలుకూరు గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్యావంశీశ్రీకృష్ణలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలో అధికారులు మండల స్పెషల్ శ్రీనివాసరావు, తాహాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో ఏపీవో జానకి రామయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చావా వేణు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, పాటిబండ్ల సత్యంబాబు, సర్పంచులు బొమ్మకంటి హరిబాబు,కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వరరెడ్డి, రామారావు, వనజ బాహటం, బొగ్గుల నాగిరెడ్డి, మువ్వా విజయబాబు, రాయల ప్రసాద్, ఓట్ల రాంబాబు, పగిడిపల్లి డేవిడ్, కరివేద రాంబాబు, ఎస్కే జాంగిర్, బాజీ , బొల్లెదు రాజేంద్ర , లబ్ధిదారులు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ లభ్యం

-వైజాగ్ ఆర్కే బీచ్ లో ఉన్న విద్యార్థి

**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**



గత వారం రోజుల క్రితం మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న గురుకుల కళాశాలలో తప్పిపోయిన చల్లా మహేష్ తండ్రి కృష్ణ. రాపల్లి చెందిన విద్యార్థి వైజాక్ ఆర్కె బీచ్ లో విద్యార్థి అనుమాన స్పదంగా తిరుగుతుండగా ఆటో డ్రైవర్ గమనించి ప్రశ్నించగా తల్లిదండ్రుల మొబైల్ నెంబర్ తెలపగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

# రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా









**కల్లూరు జనవరి 26(ప్రజా జ్యోతి):**

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రభుత్వ కార్యాలయాల్లో,విద్యాలయాల్లో మువ్వెన్నెల జెండా మురిసిపోయేలా రెపరెపలాడింది.దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా 76వ గణతంత్ర వేడుకలను ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ జండా ఆవిష్కరణ చేసి,జెండాకు వందనం సమర్పించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులను గుర్తు చేశారు.అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయంలో పులి సాంబశివుడు,ఎంపిడిఓ కార్యాలయంలో చంద్రశేఖర్,ఏఎంసీ కార్యాలయంలో భాగం నీరజ దేవి,ఎంఈఓ కార్యాలయంలో పత్తిపాటి నివేదిత,పశు వైద్యశాల నందు డాక్టర్ మమత,పోలీస్ కార్యాలయంలో ఎస్సై డి. హరిత,చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఇస్రత్ తబస్సుం,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కుతుంబాక శ్రీనివాసరావు,సాంఘిక సంక్షేమ కళాశాలలో ప్రిన్సిపల్ కనకదుర్గ ఇలా తమ తమ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పతాకావిష్కరణ చేయడంతో పండగ వాతావరణాన్ని తలపించింది.మండలంలో ఎక్కడ చూసినా మువ్వెన్నెల జెండా రెపరెపలాడుతుంటే ఎంతో చూడముచ్చటగా ఉంది.జెండా ఆవిష్కరణ అనంతరం పిల్లలకు పెద్దలకు అతిధులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,నాయకులు కార్యకర్తలు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# 76 గణతంత్ర వేడుకలు





ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

76 గణతంత్ర సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్, కొత్త బస్టాండ్ సెంటర్, పాత బస్టాండ్, మయూరి సెంటర్ లో జెండాను ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఓబిసి మహిళ జిల్లా వైస్ చైర్మన్ హారిక నాయుడు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డ నగేష్,బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణయ్య , షేక్ హిమాం సాహెబ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాల్ సింగ్ తండ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

-మన ఊరు - మన బడి



పాలేరు జనవరి 26 ప్రజా జ్యోతి

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు అంగన్వాడి స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ,పెన్నులు కంబాక్సులు పలకాలు,బలపాలుబి పంచిన మాజీ సర్పంచ్ ధరావత్ వెంకట్ నాయక్, ధరావత్ నరేష్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. గ్రామ పెద్దలు యువకులు పాల్గొని స్కూల్లోని పలు సమస్యలను, గ్రామ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. రాబోయే రోజుల్లో స్కూల్ ను మరింత అభివృద్ధి చేసి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా గ్రామ పెద్దలు యువకులు హెడ్ మాస్టర్ నవీన్ ని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధరావత్ వెంకట్ నాయక్ , ధరావత్ నరేష్ నాయక్ గుగులోత్ రమేష్ నాయక్, భుక్య నరసింహ, భూక్యా కోటేశ్వరరావు, భూక్యా రవి, భూక్య ప్రవీణ్, బాదావత్ నాగు నాయక్, ధరావత్ సురేందర్, ధరావత్ వెంకన్న, ధరావత రవీందర్ గ్రామ సెక్రెటరీ మధు, స్కూల్ హెడ్మాస్టర్ నవీన్ , పద్మ , శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జీళ్ళచెర్వు గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జీళ్ళచెర్వు హైస్కూల్ లో విద్యార్థులకు ప్లేట్లు వితరణ.**

పాలేరు జనవరి 26 ప్రజా జ్యోతి





కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య ప్లేట్లు, బహుమతులను వితరణ చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ జెండా అవిష్కరణ చేశారు. విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. పిరమిడ్స్ వేసి అకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడాపోటీలలో విజేతలకు పెండ్ర అంజయ్య బహుమతులను, ప్లేట్లను వితరణ చేయగా ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్థులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పెండ్ర అంజయ్య మాట్లాడుతూ కులమతాలకు, పేద, ధనవంతులకు చదువు అడ్డురాదని, ప్రతి ఒక్కరు చిన్న వయస్సులోనే ఇష్టపడి చదువుకోవాలని కోరారు. పాఠశాల పురోభివృద్ధి తమ వంతు సహాయం అందిస్తామని హామి నిచ్చారు. 10క్లాస్ విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.3016 అందిస్తానని, మండల ఫస్ట్ వస్తే రూ.5016 ఇస్తానని హామినిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ఎం కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణత్యాగ ఫలితంగా స్వాతంత్ర్య సిద్ధించిందిన్నారు. హైస్కూల్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయాలని పేద ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ కొండా సత్యం,సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామ పెద్దలు అంబాల నర్సయ్య, అంబాల లింగయ్య, రాంగోపాల్, కత్తి ఉపేందర్, రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

తిరుమలాయపాలెం, జనవరి 26, ప్రజా జ్యోతి :





తిరుమలాయపాలెం మండలం లో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో పివి రామకృష్ణ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంపీడీవో కార్యాలయంలో షేక్ సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి, ఐకెపి కార్యాలయంలో కొట్టే వెంకటేశ్వర్లు, వైద్య విధాన పరిషత్ లో డాక్టర్ కృప, కస్తూరిబాయ్ పాఠశాలలో కే రమాకుమారి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ ఆర్ భాస్కర్, పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ శ్రీనివాసరావు, ప్రభుత్వ పాఠశాలలో ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి స్నేహితులత, కాకరవాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంజి జాతీయ జెండా పతాకాలను ఆవిష్కరించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల ముందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినాయి, ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సూర్యనారాయణ, ఏపీవో నరసింహారావు, డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు, యల్మారెడ్డి అశోక్ రెడ్డి, లైన్మెన్ ఉండేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ

## హర్షం వ్యక్తం చేసిన కల్లూరు ఎమ్మార్పీఎస్ నాయకులు

**కల్లూరు జనవరి 26(ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డుల్లో సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కల్లూరు మండల ఎమ్మార్పీఎస్,ఎంఈఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కల్లూరు ఎమ్ఆర్పిఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఆనందంతో నినాదాలు చేశారు.నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు ఉత్సవాలు చేస్తూ సమాజంలో వివక్షకు గురవుతున్న దివ్యాంగులకు ఆసరాగా నిలిచారని,గుండె జబ్బుల పిల్లలకు ఆపరేషన్ చేయించడంలో ముఖ్య భూమిక పోషించిన కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం హర్షించదగిన విషయమని అన్నారు.రాష్ట్రంలో అనేక వర్గాల ప్రజల కోసం అనేక రకాలుగా పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత కృష్ణమాదిగకు దక్కుతుందని ఈ సందర్భంగా వారు కొనియాడారు.సరియైన సమయంలో సరియైన వ్యక్తికి పద్మశ్రీ అవార్డు వరించిందని,పద్మశ్రీ అవార్డు అందించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఖమ్మం పాటి పుల్లారావు,కొండూరి కిరణ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు ఖమ్మంపాటి.వెంకటేశ్వర్లు,రమేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు బొక్కా వెంకటేశ్వర్లు, కొరకొప్పు ప్రసాద్,తాళ్లూరి సుమన్,యంగల.వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్ బాబురావు,అబ్బాయి,రిటైర్డ్ ఈవో ఖమ్మం పాటి నాగేశ్వరరావు,నల్లగట్ల మధు, ఆనందరావు,బసవయ్య తదితరులు పాల్గొన్నారు.





# పదేళ్ల కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది

**-ఎమ్మెల్యే రాగమయి**

**- మట్టా దంపతులకు బ్రహ్మరథం పట్టిన మహిళలు**

**కల్లూరు జనవరి 26(ప్రజా జ్యోతి):**






పదేళ్ల కాలం నుంచి ఎదురుచూసిన పేదోళ్ల కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నెరవేరుతుందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. ఆదివారం కల్లూరు మండల పరిధిలోని తూర్పులోకారంలో ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ దంపతులకు మహిళలు బ్రహ్మరథం పట్టారు.కల్లూరు మండలంలో తూర్పు లోకారాన్ని ఇందిరమ్మ మోడల్ హౌస్ గా తీర్చిదిద్దటం నా కలని ఎమ్మెల్యే అన్నారు.గ్రామ శివారు నుండి పూల వర్షంతో గ్రామస్తులు స్వాగత ద్వనులు నడుమ స్వాగతాలు పలికి దంపతులను ఘనంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మంత్రుల అందరి సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటగా చేస్తామని కనివిని ఎరుగని రీతిలో సంవత్సరములోని ఆరు పథకాలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తూర్పు లోకారాన్ని మోడల్ హైలెట్గా 63 ఇందిరమ్మ ఇల్లు ఒకే గ్రామపంచాయతీకి నిరుపేదలకే అందించడం ఎంతో ఆనందంగా ఉందని పేదల సహకార ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సేవ చేసుకునే భాగ్యాన్ని అదృష్టాన్ని కల్పించిన ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పుణ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గ్రామంలోని గజమాలను దంపతులకు అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు చప్పట్లు హర్ష ధనులు నడుమ గ్రామంలో పండుగ వాతావరణం తలపించింది.ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్,మండల స్పెషల్ ఆఫీసర్ సునీత,తహసిల్దార్ పులి సాంబశివుడు,మండల పరిషత్ అధికారి చంద్రశేఖర్,కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా దేవి,సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తి లింగయ్య,కల్లూరు ఎస్సై హరిత,కల్లూరు డిప్యూటీ తాసిల్దార్ బాబ్జి ప్రసాద్,ఎంపీ ఓ సురేష్ బాబు ఏసిడిపిఓ రత్తమ్మ,,బీరవల్లి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్,ఏనుగు సత్యంబాబు,పెదబోయిన లక్ష్మీనారాయణ,బందెల రాధాకృష్ణ, జక్కు కృష్ణయ్య,పెదబోయిన శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ దామాల రాజు,తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్,నల్లగట్ల కిషోర్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా

## చరిత్రలో గుర్తుండిపోయే రోజు

**-పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ**

**-బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, జనవరి 26, ప్రజా జ్యోతి :**

ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా అయ్యారని.... 2025 జనవరి 26 రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయే రోజు అని... ఈ రోజునే తెలంగాణ యావత్తు మెచ్చేలా ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభిస్తోందని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ఏలు వారి గూడెం గ్రామసభలో వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అనే నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు దక్కేలా పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేకాధికారులను కూడా నియమించడం జరిగిందన్నారు. జాబితాలో పేర్లు రాని వారిని ప్రతిపక్షాలు రెచ్చగొట్టి ఉసిగొల్పె ప్రయత్నం చేస్తున్నాయని వారి మాటలు నమ్మి ఆందోళనలకు గురికావద్దని ప్రజలకు సూచించారు. మహానీయులను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం ఏలు వారి గూడెం ఇందిరమ్మ ఇండ్లు 50, రైతు భరోసా క్రింద 208 తెల్లని రేషన్ కార్డులు, 18 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 22 మంది కి మంజూరు కాగా వారికి మంజూరైన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీ ఓ సూర్యనారాయణ, ఏపీవో నరసింహారావు, ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి స్నేహలత, మాజీ ఎంపీపీ లు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, పోట్ల కిరణ్, షేక్ సైఫుద్దీన్, ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు, తాటికొండ కిరణ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరి గద్దె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.